06ATP27_06ATP27.qxd 28-01-2023 PM 10:07 Page 1



## శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

- నేత్రపర్వంగా శ్రీ ఛాయా ఉష సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణోత్సవం- భక్తిశ్రద్ధలతో మహాసౌర పూర్వక అరుణ సూర్య నమస్కారాలు, రుద్రాభిషేకం



ప్రత్యేక పూజలందు కొంటున్న శ్రీ సూర్య నారాయణస్వామి



కళ్యాణోత్సవం అనంతరం శ్రీ ఉషా ఛాయ సమేత శ్రీ సూర్యనారాయణస్వామి ఉత్సవమూర్తులు

**ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త :** చోళరాజుల కాలం 13వ శతాబ్ధంలో నిర్మించబడిన రాష్ట్రంలోనే రెండవదిగా, భారత దేశంలోనే 8వ దేవాలయంగా, ప్రపంచంలోనే దక్షిణాభిముఖముగా ఉన్న ఏకైక సూర్యదేవాలయంగా చరిత్రకెక్కిన ఉరవకొండ మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మాఘ శుద్ధ రథసప్తమి వేడుకలు శనివార ం దేవాదాయశాఖ, గ్రామస్థుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు షోఢశోపచార పూజ, శ్రీ రామలింగేశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, సూర్యునికి మహాసౌర పూర్వక అరుణ సూర్యనమస్కారాలు, రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికపై శ్రీఛాయా ఉష సమేత శ్రీ సూర్యనారాయణుని ఉత్సవమూర్తులను కొలువుదీర్చి వేదపండితుల మంత్రోశ్చరణలు, మేళతాళాలు, మంగళవాద్యాల నడుమ కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా తిలకించిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం అష్టోత్తర శత క్షీరాభిషేకం కొనసాగింది. మహాగణపతి హోమం, నవగ్రహ, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక, అరుణ, దుర్గాసూక్త హోమాలు జరుగగా స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వివిద జిల్లాలతోపాటు తెలంగాణ, కర్నాటక ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలిరాగా ఉదయం నుండి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, వైస్ ఎంపీపీ బి.నరసింహులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోగల పురాతన శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలోనూ ఉదయం మోదలు సాయంత్రం వరకు స్వామివారికి విశేష పూజలు కొనసాగగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## జెడిఎస్ పార్టీ పావగడ టౌన్ నూతన కమిటీ నియామకం



జెడిఎస్ పార్టీ నగర నూతన కమిటీ

**పావగడ, జనవరి 28 ప్రభాతవార్త :** పావగడ టౌన్ జెడిఎస్ పార్టీ నూతన కమిటీని శనివారం నియమించినట్లు పార్టీ తాలూకా అధ్యక్షులు బలరాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న టౌన్ అధ్యక్షులుగా గద్దం తిమ్మరాజు, గౌరవాధ్యక్షులుగా ఈరన్న, ఉపాధ్యక్షులుగా కొండ్రాళ్ల రామన్న, యన్‌కె.నాగరాజు, లక్ష్మినరసప్ప, ఎస్ఎస్‌కె వెంకటేష్, కార్యదర్శిలుగా సాధిక్ సాబ్, శ్రీరామప్ప, బ్రహ్మేంద్రకుమార్‌ను నగర వాఖ్యాలుగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి తిమ్మరాయప్ప విజయం కోసం కృషి చేస్తామన్నారు. పార్టీ నాయకులు మనుమహేష్, జిప వెంకటేష్, కావలగెరె రామాంజినే, నల్లప్ప, సుబ్బరాయప్ప తదితరులు వీరిని అభినందించారు.

## సకాలంలో రుణాలు చెల్లిస్తే బ్యాంకులు అభివృద్ధి చెందుతాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పావగడ, జనవరి 28 ప్రభాతవార్త :** సకాలంలో రుణాలు తీసుకున్న రైతులు చెల్లిస్తే ఏ బ్యాంకులైనా అభివృద్ధి చెందుతాయని స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప తెలిపారు. శనివారం పట్టణం లోని పిఎల్డి బ్యాంకు ద్వారా అంగడి రూమ్‌ల నిర్మాణానికి శంకుస్తాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నేడు రైతులు పంటలు పెట్టాలంటే వెనుకడుగు వేస్తున్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందక రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. వర్షాలు వచ్చి పంటలు పండితే గిట్టుబాటు ధరలు ఉండవని వర్షాలు లేక పంటలు పండక ఒకవైపు రైతులు కష్టాలకు గురవుతున్నారన్నారు. అయినప్పటికీ సకాలంలో రైతులు రుణాలు చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ ్పడాలన్నారు. ఈ సందర్భంగా పియల్‌డి బ్యాంకు అధ్యక్షులు అశ్వర్థనారాయణ, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, డిసిసి బ్యాంకు డైరెక్టర్ టి.ఎన్.నరసింహయ్య, కెఎంఎఫ్ జిల్లా డైరెక్టర్ చెన్నమల్లయ్య, గోవిందప్ప, శేషగిరి, తిమ్మానాయుడు, గంగాధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలోకి వచ్చాయని కోళ్లకు విషం

- 30 కోళ్లు మృతి- ఆక్రోశం వ్యక్తం చేసిన బాధితులు
- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



మృతి చెందిన కోళ్లు

**రొద్దం, జనవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో ఎస్సి,బిసి కాలనీ వాసులకు చెందిన ఎస్ హనుమప్ప, ఎస్. కిష్టప్ప, ఓ. అంజినప్ప, కె. సుబ్బన్న కె. నారాయణ, నరసప్పలకు చెందిన 30 జాతి కోళ్లు మేత మేయానికి ప్రక్కనే ఉన్న రాగి పంట సాగు చేసుకున్న పొలంలోకి వెళ్లాయి. పొలం రైతు కె. సుబ్బరాయుడు తన రాగి పొలంలో మేత మేయటానికి వచ్చిన కోళ్లకు విషం ఇవ్వ డంతోనే దాదాపు 30 కోళ్లు చనిపోయాయని రూ. 35 వేలు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. కోళ్లకు మందు పెట్టి చంపిన రైతు కె. సుబ్బరాయుడుపై కేసు నమోదు చేసి తమకు నష్టపరిహారం ఇప్పించాలని సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మృతి చెందిన కోళ్ల బాధితులు తెలిపారు.

## నేడు ఉరవకొండలో సీపీఐ తాలుకా సమితి సమావేశం

- హాజరుకానున్న జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఉరవకొండ తాలుకా సమితి సమావేశం ఆదివారం (నేడు) పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆ పార్టీ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.శివన్న హాజరవుతారన్నారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## షేర్‌మార్కెట్ పై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అమరాపురం, జనవరి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపం నందు షేర్ మార్కెట్ల పై వినియోగదారులకు అడ్వైజర్ షేక్ షహియాద్, బిజినెస్ పార్టునర్ మారుతి ఆధ్వర్యంలో శనివారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడ్వైజర్ షహియాద్ మాట్లాడుతూ షేర్ల పట్ల వినియోగదారులకు అవగాహన తోపాటు దానిపట్ల చైతన్యం అవసరమన్నారు. ముఛ్యావల్ ఫండ్, షేర్ మారె ్కట్, లాంగ్ టర్న ఇన్వేస్టుమెంటుపైన వినియోగదారులు ఖచ్చితమైన అవగాహన ఉండాలన్నారు. ఈసందర్భంగా మోతిలాల్ షాజా వోష్‌వాల్ సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం చేయడానికి ప్రత్యేక పూజలు

**అమరాపురం, జనవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో బసవన్నపల్లి నందు నారాలోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి నాయకులు శనేశ్వరస్వామికి శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శివకుమార్, తదితరుల సమక్షంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 101 టెంకాయలను స్వామి వారికి సమర్పించి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి నాయకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉప్పార సముదాయ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలి- జికె.గిరీష్ ఉప్పార్



కర్ణాటక ఉప్పార అభివృద్ధి నిగమ నియమిత అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, జనవరి 28 ప్రభాతవార్త :** పావగడ తాలూకా లోని ఉప్పర సముదాయం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని కర్ణాటక ఉప్పార అభివృద్ధి నిగమ నియమిత అధ్యక్షుడు జికె.గిరీష్ ఉప్పార్ సూచించారు. శనివారం ప ట్ట ణ ం లో ని యోగివేమన దేవస్థానం ఆవరణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. తమ పిల్లలను విద్యావంతులను చేయాలని, విద్యా రంగంలో అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామన్నారు. ఉప్పార అభివృద్ధి నిగమ నియమిత నుంచి వచ్చే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఇళ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఇల్లు లేని వారికి కూడా ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం తాలూకా భగీరథ ఉప్పార సంఘం, భగీరథ యువకుల సంఘం ఆధ్వర్యంలో జికె.గిరీష్ ఉప్పార్‌ను సన్మానించారు. ఈసందర్భంగా తాలూకా అధ్యక్షులు కృష్ణప్ప, కార్యదర్శి నాగరాజు, యువక సంఘం అధ్యక్షులు అక్కులప్ప, కార్యదర్శి గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

**గుడిబండ, జనవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిసిగిరి గ్రామంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి వై.వి.సుబ్బారావు, వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్, మడకశిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగును పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషజ చేస్తోందని మార్చి నెల నుంచి ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో చిరునధాన్యాలను కొనుగోలు చేస్తుందని చిరుధాన్యాలకు విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసినప్పుడే రైతు లాభదాయకంగా ఉంటాడని అన్నారు. మోహన్‌కుమార్ మాట్లాడుతూ.. భారతదేశ సహకారంతో ఐక్య రాజ్యసమితి వారు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 ప్రపంచమంతా జరుపుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎంజారేగౌడ్, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, ప్రకృతి సేద్యం సిబ్బంది, ఏపి మాస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది గోపాల్ రాజు, అనిల్ రైతులు పాల్గొన్నారు.

## పి.బ్యాడిగెరలో పొలం బడి




పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 28 ప్రభాతవార్త :** పి.బ్యాడిగెర పంచాయితీ పరిధిలో పొలంబడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. పొలం బడి ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఎలా సాధించడం, శత్రు పురుగులు, మిత్ర పరుగుల గురించి రైతులకు అవగాహణ కల్పించడంతోపాటు అంతర పంటలు, పొలం గట్టుపైన వేసుకునే పంటల గురించి రైతులకు తెలియజేశారు. ఎరువుల వాడకం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగుతాయి, అందుకే ప్రకృతి సిద్ధమైన ఎరువులను వాడి రైతులు మంచి దిగుబడి సాధించాలన్నారు. రబి సీజన్‌లో పండిన విత్తనాలను ఖరీఫ్ సీజన్‌కు వాడే విధంగా సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు దాక్షాయిని, దిల్‌షాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

-మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రం తరలింపు

**ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోపిడి గ్రామ సమీపంలో శనివారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్షానుపల్లి గ్రామానికి చెందిన సురేష్‌బాబు, రాకెట్ల గ్రామానికి చెందిన నవీన్ తీవ్రంగా గాయపడ్డారు. సురేష్‌బాబు తన భార్య ప్రసవించడంతో ఆమె పుట్టినిల్లు రాకెట్లలో చూసి నవీన్‌తో కలిసి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి తిరుగుపయణంకాగా మోపిడి గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్ర వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొని ఆపకుండా వెళ్లిపోయినట్లు బాధితులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన సురేష్‌బాబు, నవీన్‌లను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై వైద్యుల సూచనల మేరకు వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.





ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సురేష్‌బాబు, నవీన్ దృశ్యాలు

## పోలీసుల వైఫల్యాన్ని ప్రశ్నిస్తే కేసులా..?

- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత టిడిపి నేతలు

**పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త :** పోలీసుల వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా అంటూ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. పట్టణంలోని సవిత కార్యాలయంలో శనివారం ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిన్నటి రోజు కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా బహిరంగ సభలో వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రజా స్పందన చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. పోలీసుల వైఫల్యాలన్ని ప్రశ్నించినందుకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చంన్నాయుడుపై కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వం చేతకాని తనానికి ఇదొక నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం కూడా ప్రశాంతంగా లేదని, లోకేష్ అధికారం, ఆశించి యాత్ర చేయడం లేదన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, యువత కోసం, ప్రజలకు భరోసా కల్పించేందుకు యువగళం పాదయాత్ర ప్రారంభించారని ఆమెవివరించారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడే ప్రసక్తే లేదన్నారు. పాదయాత్రను విజయవంతం చేసి తీరుతామని ఆమె ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు మాదవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్రనాయుడు, మారుతి వాసుదేవరెడ్డి, మంజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని బసినేపల్లి గ్రామంలో శనివారం గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం సుదీంద్రస్వామి సమర్పించిన పట్టువస్త్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత తిమ్మప్పస్వామికి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## భూ సర్వేకు డ్రోన్ల వినిమయం



డ్రోన్లు పరిశీలిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 28 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలో సమగ్ర భూ సర్వే కార్యక్రమం నిమిత్తం డ్రోన్ల సహకారంతో సర్వే చేపట్టనున్నట్లు మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయం ప్రాంగణంలో డ్రోన్ టెస్టింగ్ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్‌య మహబూబ్‌బాష, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సత్తార్, సచివాలయం సిబ్బంది, ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరేపల్లి పంచాయితీలో వైద్య సేవలు



వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 28 ప్రభాతవార్త :** ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌తో గ్రామాల్లోకి వెళ్లి వైద్య సేవలను అందిస్తున్నారు. శనివారం కొమరేపల్లి పంచాయితీలో రోగులకు వైద్యసేవలు అందించినట్లు డా.గాయత్రి, సంతోష్, సుందరయ్య, బిక్షపతి, ఆశావర్కర్లు సావిత్రమ్మ తదితరులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించడంతోపాటు మందులను పంపిణీ చేశారు. ఎఫ్‌పిఎస్ పథకం మంచిదని ఈ పథకం కింద సచివాలయాల వారీగా వైద్య సేవలను రోగులకు అం దిస్తామని డాక్టర్ గాయత్రి తెలిపారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎన్‌సిడి వైద్యాధికారి డాక్టర్ నివేదిత

**పుట్టపర్తిటౌన్, జనవరి 28, ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందగలరని జిల్లా ఎన్‌సిడి వైద్య అధికారి డాక్టర్ నివేదిత పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అర్బన్ ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాలల సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌ను ఆమె సందర్శించారు. రక్తహీనత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఆరోగ్య కేంద్రంలో టీకా కార్యక్రమం గర్భవతులకు, బాధితులకు ఇస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సులభంగా, తక్కువ ఖర్చుతో ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఆ విషయం బాలింతలు, గర్భవతులకు తెలియజెప్పాలని సిబ్బందికి సూచించారు. హాస్టల్‌లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అక్కడి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఫణీంద్ర, సిహెచ్‌ఓ నగేష్, సూపర్‌వైజర్ నాగరత్న, హాస్టల్ అధికారి శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయే రైతులు నష్టపరిహారం కొరకు దరఖాస్తు చేసుకోండి



సచివాలయంలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జనవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వైలవముంద్రం గ్రామంలో కొత్తపల్లి రెవెన్యూ పొలానికి సంబంధించిన రైతులకు రెవెన్యూ అధికారులు ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహాశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, సర్పంచ్ ఇందిరమ్మ, ఎంపిటిసి ఆదిలక్ష్మి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, కొత్తపల్లి రెవెన్యూ పొలాల్లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 342 ముదిగుబ్బ నుండి పుట్టపర్తి వరకు రోడ్డు విస్తరణ నిమిత్తం భారత రాజ్యాంగపు రాజ్యమార్గాల మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వుల మేరకు 3జి షెడ్యులో కనబరచిన రైతులు, భూములకు సంబంధించి వారి వివరాల ఒరిజినల్ డాక్యుమెంట్‌లు, నకలు, అడంగలు, 1బి రికార్డులు మొదలగు పత్రాలను తీసుకొని రావాలని సదరు రైతులకు సూచించారు.

## సమస్యలు పరిష్కరించనప్పుడు సమావేశాలు ఎందుకు

- అసహనం వ్యక్తం చేసిన తెదేపా కౌన్సిలర్ రత్నప్పచౌదరి



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జనవరి 28, ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించనప్పుడు కౌన్సిల్ సమావేశాలు ఎందుకంటూ కౌన్సిలర్, టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి అజెండా పేపర్లు చింపి అసహనం వ్యక్తం చేశారు. శనివారం పుట్టపర్తి నగర పంచాయతీ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రత్నప్పచౌదరి మాట్లాడుతూ, తన వార్డు పెద్ద కమ్మవారిపల్లిలో మోకాలు లోతు గుంతలు పడి ద్విచక్రవాహనాలు కూడా పోలేని పరిస్థితి నెలకొందని, వీధిలైట్లు లేవన్నారు. తాగునీటి మోటార్లు చెడిపోయాయని, కనీసం ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు స్మశాన వాటిక లేదన్నారు. ఎన్నిసార్లు కౌన్సిల్ దృష్టికి తెచ్చినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి వార్డులపై వివక్ష చూపుతున్నారని, మీకు అధికారం ఉంది, మమ్మల్ని బహిష్కరించండి అంటూ వాక్‌ఔట్ చేసి వెళ్ళిపోయారు. అనంతరం కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, స్మశాన వాటికకు 3 ఎకరాలు నెలక్రితమే ఎమ్మెల్యే కేటాయించారన్నారు. కమీషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, రహదారికి రూ.20 లక్షలు మంజూరు అయ్యిందని, త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. బోరు వేయాలంటే గ్రామం చుట్టూ చెరువు నీరు ఉందని, తగ్గిన వెంటనే బోరు వేస్తామన్నారు. కౌన్సిలర్లు సాయిగీత, సూర్యగౌడ్‌లు మాట్లాడుతూ, పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలని, వీధిలైట్లు వేయించాలని కోరారు. వైస్ ఛైర్మన్ తిప్పన్న, చెరువు భాస్కర్ రెడ్డిలు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు. సమస్య వెంటనే పరిష్కరించాలని ఛైర్మన్ ఓబుళపతి అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.

## కేబుల్ వైరు చోరీ కేసులలో ముద్దాయిలు అరెస్ట్



విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న సిఐ జయనాయక్, ఎస్ఐ నరసింహుడు

**బుక్కపట్నం రూరల్, జనవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మదిరే బయలు, చిలకల గడ్డపల్లి, కొట్టాల గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో కేబుల్ వైరు చోరీ జరిగినట్లు ఫిర్యాదు రావడంతో క్రైం నెం 02/2023, 03/2023గా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జిరగిందని, ఈ కేసులలో దర్యాప్తు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ జయనాయక్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ, జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, డిఎస్పి డా.టి.డి.యశ్వంత్‌ఆదేశాల మేరకు సిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ దర్యాప్తులో లింగప్పగారిపల్లికి చెందిన ఓబన్నగారి చంద్రబాబు, నగరి నరేష్ అలియాస్ ఉమ్మినేనినరేష్‌లను ముద్దాయిలుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. వారి వద్ద నుండి దొంగతనం చేసిన సుమారు 200 మీటర్ల కేబుల్ వైరును, దొంగతనానికి ఉపయోగించిన హోండా షైన్ ద్విచక్రవాహనం, వైర్‌కట్టర్‌లను సీజ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ముద్దాయిలను కూడా రిమాండ్ నిమిత్తం పుట్టపర్తి కోర్టుకు హాజరు పరచడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ దర్యాప్తులో పాల్గొన్న సిఐ జయనాయక్, బుక్కపట్నం ఎస్ఐ కె.నరసింహుడు, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించడం జరిగిందన్నారు.

## రూ.50ల రుసుముతో భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకోండి

**కొత్తచెరువు, జనవరి 28, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లాలో భవన నిర్మాణ కార్మికులుగా పనులు చేసుకుంటున్న కార్మికులు, 100 రోజుల పనిదినాలు దాటిన ఉపాధి హామీ కూలీలు రూ.50ల సభ్యత్వ రుసుము చెల్లించి భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ సహాయ కార్మిక శాఖ అధికారి నరేష్ ఓ ప్రకటనలో కోరారు. అలాగే కార్మికులకు రెన్యువల్‌కొరకు సంవత్సరానికి రూ.12లు చొప్పున 5 సంవత్సరాలకు రూ.60 రూపాయలు చొప్పున సభ్యత్వ రుసుమును రూ.50లతోకలసి మొత్తం రూ.110లు చెల్లించాలని ఆయన భవన నిర్మాణ కార్మికులను కోరారు. ఈ సభ్యత్వం చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు, ప్రమాద బీమా వర్తింపజేయబడుతుందని ఆయన తెలియజేశారు.

## వాసవి కన్యకాపరమేశ్వరిదేవి 25వ వార్షికోత్సవాలు

-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా వార్షికోత్సవాలు
-ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో మహా కుంభాభిషేక మహాయజ్ఞం

**గోరంట్ల, జనవరి 28 ప్రభాతవార్త**

పట్టణంలో వెలసిన శ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవి దేవాలయంలో 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య యువతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో మహాకుంభాభిషేక మహాయజ్ఞం మరియు అఖండ దీపారాధన రక్షాబంధనపూజ, వేద పఠనము, పంచగవ్యపూజ కలశస్థాపన, చతుర్వేద పారాయణం, అభిషేకాలు, వేద పారాయణము, దీక్షాహోమం, సర్వదేవత హోమం, శ్రీవాసవిమూలమంత్ర హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, కుంభాభిషేకంతో పాటు కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన అమ్మవారి జీవితచరిత్రను తెలిపే మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నూకల బలరాంగుప్తా, గౌరవాధ్యక్షులు దొంతి సూర్యప్రకాష్, సెక్రటరీ మద్దాల నందగోపాల్, తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు శ్రీవాసవి పీఠం బెంగుళూరు నుండి శ్రీశ్రీశ్రీపరమపూజ్య సచ్చిదానందసరస్వతిస్వామి, పశ్చిమగోదావరి జిల్లా పెనుకొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీకృష్ణానందపురిస్వామి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం శేఖర్, సర్పంచు సరోజానాగేనాయక్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్య క్రమాలను విజయవంతం చేయాలని ఆర్యవైశ్యసంఘం జాయింట్ సెక్రటరీ జయం సుధాకర్, కోశాధికారి మాధవగుప్తా, కార్యవర్గసభ్యులు మట్టా మంజునాథ్, రాధాకృష్ణయ్య, నూకల దినేష్ హరీష్‌బాబు, లక్ష్మీనాగరాజు, గోపాలకృష్ణయ్య, బైసాని కృష్ణమురళి, తదితరులు కోరారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## పెద్దారెడ్డి పాదయాత్రకు టిడిపి మాజీ సర్పంచు సంఘీభావం



ఎమ్మెల్యే పాదయాత్రలో పాల్గొన్న టిడిపి మాజీ సర్పంచు

**పెద్దపప్పూరు, జనవరి 28 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన పాదయాత్రకు పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచు రఘునాథరెడ్డి శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వివిధ కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజల్లో వుంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నాయకత్వం తనకు ఎంతగానో నచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన నరవత్నాల సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి లబ్ధి పొంది రైతులు, కూలీలు, చిరువ్యాపారులు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. త్వరలోనే చాగల్లులో పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలతో వైసిపిలో చేరబోతున్నామన్నారు. ఆయన వెంట పెద్దపప్పూరు వైసిపి నాయకులు జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, సీనియర్ నాయకులు నరసాపురం రామాంజులరెడ్డి, బొందలదిన్నె రాఘవరెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ నేషనల్‌కు ఎంపికైన తాడిపత్రి యువకిరణం



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా అలుగోలులో జరిగిన ఏపి స్కూల్ గేమ్స్ అండర్–17 బాలికల కబడ్డీ విభాగంలో తాడిపత్రికి చెందిన సాయిచైతన్య స్కూల్ విద్యార్థిని గౌతమి జాతీయస్థాయికి ఎంపికకావడం అందరూ గర్వించతగ్గ విషయం. విద్యార్థిని ఎంపిక కావడం పట్ల తాడిపత్రి ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందిస్తూ పది వేల రూపాయలను బహుమతిగా అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ నాగరాజు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు నాగవీరారెడ్డి, పద్మవాణి హైస్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య, టార్గెట్ స్కూల్ ఎ.జయచంద్ర, సూర్యస్కూల్ బాబయ్య, సర్‌విశ్వేశ్వరయ్య రవిప్రకాష్, సాయితేజ స్కూల్ రవిశంకర్, అరవింద స్కూల్ మీనాక్షినాయుడు, గౌతమ్‌మోడల్‌స్కూల్ మధుసూదన్‌రెడ్డి, నారాయణస్కూల్ నరేంద్ర, శాతవాహన స్కూల్ రాజారెడ్డి, గ్లోబల్ స్కూల్ సుధాకర్, బాష్యంస్కూల్ భాస్కర్, ప్రగతి స్కూల్ సుబ్రమణ్యం, సాయిచైతన్య స్కూల్ నరసింహ, రవితేజ స్కూల్ నాగేంద్ర, వాసవిస్కూల్ శ్రీనివాసరావులు హాజరై విద్యార్థిని గౌతమిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందచేస్తామని ఈ సందర్భంగా వారు విద్యార్థినికి తెలియచేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారి



మందులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి మహబూబ్‌బాష

**యాడికి, జనవరి 28 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో శనివారం మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష పలు వ్యవసాయ దుకాణాలను తనిఖీ చేశారు. సంకల్ప రిటైల్‌స్టోర్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పురుగుమందులు, ఎరువుల నాణ్యతా పరీక్షల నిమిత్తం అమరావతి, తిరుపతిలోని పరీక్షా కేంద్రాలకు పంపినట్లు తెలిపారు. రైతులకు పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు విక్రయించే సమయంలో తప్పకుండా వారికి బిల్లులు ఇవ్వాలని తెలిపారు. ఎరువుల ధరలు అందరికి కనిపించేలా బోర్డులో ప్రదర్శించాలని ఎరువుల దుకాణదారులకు అవగాహన కల్పించారు. రిజిస్టర్డ్ కంపెనీల ఉత్పత్తులు అమ్మాలని, లేని యెడల దుకాణదారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒ రమేష్ పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో మాఘమాసం పూజలు



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 28 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జనచైతన్యయాత్ర



వృద్ధునితో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జనచైతన్యయాత్ర చేపడుతున్నట్లు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ సచివాలయం పరిధిలో శనివారం ఆయన జనచైతన్యయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అవ్వాతాతలను పలుకరిస్తూ వారికి పెన్షన్లు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రానివారు అర్హులై వుంటే తెలపాలని అధికారులను కోరారు. వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ ముందుకు సాగారు. నీటి సమస్య వుంటే తెలపాలని వెంటనే పరిష్కరిస్తామని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి రవికుమార్, కేశవరెడ్డి, వైసిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

పట్టణంలోని 2వవార్డులో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవ్వాతాతలతో కొంతసేపు ముచ్చటించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరు నీటి సమస్య వుందని తెలిపారు. వెంటనే ఆయన స్పందిస్తూ నీటి సమస్యకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాడిపత్రిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలపాలని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు, టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అజ్మీర్‌ఖాజా గరీబ్ నవాజ్ చాదర్



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

**యాడికి, జనవరి 28 ప్రభాతవార్త**

ఆదివారం అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని యాడికి మత గురువులు, పెద్దలు, ముస్లింసోదరులు ఉమ్మడిగా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం స్వామివారికి చాదర్‌ను తెచ్చినట్లు వారు తెలిపారు. యాడికిలోని కుంటకట్టలో వెలసిన సికిందర్ హాజీవలి దర్గాలో అత్యంత భక్తిశ్రద్ధలతో అజ్మీర్‌దర్గా నుండి తెచ్చిన ఖాజా గరీబ్ నవాజ్ చాదర్‌ను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం దర్గాపై సమర్పించినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తార్‌వలి, అబ్దుల్లా, బాబుల్లా, ఫకృద్ధీన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




మాట్లాడుతున్న సిఐ కత్తి శ్రీనివాసులు

**అనంతపురం క్రైం, జనవరి 28 ప్రభాతవార్త**

జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక శారద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. పిల్లల భద్రత, బాల్య వివాహాలు, దిశ యాప్, ఈవ్ టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, అనంత ఈగల్ ఐ యాప్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్‌నేరాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. పోలీసులతోపాటు శారద మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్‌లో రథసప్తమి మహోత్సవం



యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త**

3వ రోడ్డులో ఉన్న సాయి విజా ్ఞన్ పాఠశాలలో రథసప్తమి జరుపుకున్నారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.లావణ్యరామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం రథసప్తమి యొక్క ప్రత్యేకతను ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ యోగాసనాలు చేశారు. అదే విధంగా సూర్య నమస్కారాలు కూడా చేశారు.

## ఇంటింటి ప్రచారంలో ఎంఎల్‌సి అభ్యర్ధి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ టీచర్స్ అభ్యర్థి రూపాయి డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అతనితో పాటు ఆయన సతీమణి అర్చన, సోదరి వరలక్ష్మితో పాటు పలువురు గ్రాడ్యుయేట్ టీచర్లు ప్రచారంలో పాల్గొని వచ్చే ఎంఎల్‌సి ఎన్నికల్లో డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి తప్పకుండా గెలిపించాలని వారు పట్టభద్రులను కోరుతూ ముందుకు సాగుతున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నల్లచెరువు ఖాజీ



ఎమ్మెల్యే చేతుల మీదుగా ముస్లిం ఖాజీగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న పఠాన్ అమీర్‌ఖాన్

**నల్లచెరువు, జనవరి 28, ప్రభాతవార్త:**

మండంలోని జామియా మసీద్ ఖాజీగా నియమితులైన పఠాన్ అమీఖాన్‌కు పదవి దక్కడంతో నల్లచెరువు ముస్లిం సోదరులు అందరూ కలిసి ఎమ్మెల్యేను సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ అమీన్‌ఖాన్ మాట్లాడుతూ మండలంలోని మసీదులకు ఖాజీగా పదవి రావడంపై నన్ను నమ్మి ఈ పదవిని ఇచ్చినందుకు మీ నమ్మకాన్ని ఓమ్ముచేయకుండా సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బట్టి హైదర్‌వలి, కే.పూలకుంట సర్పంచ్ యూసుఫ్, మాజీ సర్పంచ్ అక్బర్, కరీం ,బషీర్,జిల్లాన్ బాషా,తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి : సిడిపిఒ

**ముదిగుబ్బ, జనవరి 28 ప్రభాతవార్త**



అంగన్‌వాడి కార్యకర్తలతో సమావేశమైన సిడిపిఒ

గర్భవతులు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిడిపిఒ వరలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడీలతో శనివారం సిడిపిఒ వరలక్ష్మి సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలకు బరువు, ఎత్తు, పిల్లల ఆరోగ్య పరిస్థితి వివరాలను సేకరించాలన్నారు. పిల్లల్లో సీజనల్‌వ్యాధులను గుర్తించాలని, గర్భవతులు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించి పాలు, గుడ్లు, బాలామృతం సకాలంలో అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడి కేంద్రాల సమయ పాలన పాటించాలని పిల్లలకు అందించే పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా సక్రమంగా అందించాలని అంగన్‌వాడి కార్యకర్తలకు సిడిపిఒ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సత్యవతి, విజయ కుమారి, ఇందుమతి, సత్యనారాయణమ్మ, అనిత, ముంతాజ్ పాల్గొన్నారు.

## డిడిఎగా ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య ఎం.సురేష్‌బాబు



డిడిఎ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఎం.సురేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త**

జెఎన్‌టియు అనంతపురం విశ్వవిద్యాలయంలో శనివారం డిడిఎ ఇన్‌చార్జ్ డైరెక్టర్‌గా ఆచార్య ఎం.సురేష్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతి ఆచార్య జి.రంగజనార్ధన్, రెక్టార్ ఆచార్య యం.విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఉపకులపతి, రెక్టార్, రిజిస్ట్రార్ నేతృత్వంలో విశ్వవిద్యాలయం తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవి నాకు ఇచ్చినందుకు ఉపకులపతి ఆచార్య జి.రంగజనార్ధన్, రెక్టార్ ఆచార్య యం.విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## సంస్కృతి సాంప్రదాయలను కాపాడే బాధ్యత యువత మీదే ఉంది



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త**

మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపడే బాధ్యత నేటి యువత మీద ఉందని కానీ పాశ్చాత్య మోజులో మన యొక్క సంస్కృతి సంప్రదాయాలను మరిచి పోతున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అడిషనల్ ఎస్పి హనుమంతు పేర్కొన్నారు. శనివారం ఎస్‌ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో సంస్కర భారతి వారు సాయిట్రస్టు వారి సహకారంతో ఏర్పాటు చేసిన వందే యువ భరత్‌కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వందే యువ భరత్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం అభినందనీయమని విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌ఎస్ బిఎన్ కళాశాల ప్రెసిడెంట్ రమణారెడ్డి, కార్యదర్శి నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రాజు, సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయికుమార్, సంధ్యమూర్తి, పుణ్యవతి, కంబదూరు నబి రసూల్, సంస్కర భారతి సభ్యులు, యాంకర్ రమేష్, శ్రీదేవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు. దాదాపు 500 మంది విద్యార్థులు దేశ భక్తి గీతాలు, బృంద గానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరందరి పేర్లను నమోదు చేసుకుని ఆన్‌లైన్ ద్వారా ప్రశంస పత్రాలను అందించారు.

## అనంత బాలోత్సవం-2023

**అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త**



ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

అనంత బాలోత్సవం-2023 కార్యక్రమం ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల డ్యాన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. దేశం మనదే తేజం మనదే అనే పాటకు చక్కటి డ్యాన్స్ చక్కటి ప్రదర్శన కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జిల్లా పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగాఎస్పీ పక్కీరప్ప సంకల్పంతో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ నిర్వహిస్తున్న విషం తెలిసిందే.

## కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే



హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**నల్లచెరువు, జనవరి 28, ప్రభాతవార్త**



లబ్ధిదారులకు పథకాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మండల పరిధిలోని ఓరువాయి గ్రామ సచివాలయ పరిధిలోని యు.మల్లిరెడ్డిపల్లి, బోయపల్లి, గురుకానిపల్లి, మందాల వాండ్లపల్లి, కుమ్మరవాండ్లపల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బలారపు లక్ష్మిదేవి, జడ్‌పిటిసి భర్త బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, కోఆప్షన్ సభ్యులు బట్టి హైదర్‌వలి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, సహకర సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ

**గాండ్లపెంట, జనవరి 28, ప్రభాతవార్త:**



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మండల కేంద్రం లోని గంగా భవాని ఆలయం ముందు శనివారం పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమాన్ని ఆలయ కమిటీ నివార్వహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలైన మల్లికార్జునరెడ్డి, రాణి దంపతులు మరియు శివకుమార్‌లు పూజా కార్యక్రమంలో పాల్గొని పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ కార ్యక్రమాన్ని వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా పోతురాజు విగ్రహాన్ని ఆలయం ముందు ప్రతిష్టించారు. అనంతరం విగ్రహ దాతలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవారి త్రిశూలం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నటరాజ్, వెంకటేశ్వర్లు,మహేష్, నరసింహాగౌడ్, ఆనంద్,రవీంద్రరెడ్డి, ఓబులరెడ్డి, గంగయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన లాప్‌టాప్ బ్యాగ్

-పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన వైకాపా నాయకులు సోమిరెడ్డి

**నల్లచెరువు, జనవరి 28, ప్రభాతవార్త:**



బ్యాగ్‌లో ఉన్న వస్తువులను పోలీసులకు అప్పగిస్తున్న సోమిరెడ్డి

మండల పరిధిలోని బండ్రేపల్లి సమీపంలో రోడుమీద లాప్‌టాప్ బ్యాగ్ పడిఉండటంతో బండ్రేపల్లి నుండి రిజర్వాయర్ అదే రోడ్డు పనులు చేస్తున్న సూపర్‌వైజర్ రెడ్డి ప్రసాద్, సోమిరెడ్డి లాప్‌టాప్ బ్యాగ్‌ను తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఆ బ్యాగ్‌లో 1 ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్, 2 మొబైల్ చార్జర్లు, 1 కటింగ్ బ్లేడ్, 2 బ్లాక్ టేపులు, రిమోట్, ఒక స్వెట్టర్, బ్యాగ్, 8 చిన్న పెన్నులు ఉన్నట్లు గుర్తించి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌ను అందించిన సోమిరెడ్డిని, రెడ్డి ప్రసాద్‌ను స్థానిక ఎస్సై వరలక్ష్మి అభినందించారు. వీటిలోని వస్తువులు ఎవరైనా పోగొట్టుకొని ఉంటే నల్లచెరువు పోలీస్‌స్టేషన్‌కు సంప్రదించాలని ఎస్సై వరలక్ష్మి తెలిపారు.

## ఉపాది పనులు కల్పించండి



ఎంపిడిఓ ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం.

**పామిడి, జనవరి 28 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ పరదిలోని పామిడి, పి.కొండాపురం, పి.కొత్తపల్లి గ్రామస్థులకు జాబ్ కార్డులను మంజూరు చేసి ఉపాది పనులను కల్పించాలని సిపిఎం నాయకులు అణిమిరెడ్డి డిమాండ్ చేశారు. జాబ్ కార్డులను అందించండి.. ఉపాది పనులను కల్పించాంటూ శనివారం సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పట్టణంలో ర్యాలీ చేపట్టి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని ఎంపిడిఓ ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో పామిడి నగరపంచాయతీ కావటం కారణంగా పామిడి, పి.కొత్తపల్లి, పి.కొండాపురం గ్రామాల్లో ఉపాధిహామి పథకాన్ని రద్దు చేయటం జరిగిందని తెలియజేస్తూ ఇటీవలే పామిడి గ్రామపంచాయతీగా రూపుదిద్దుకున్న క్రమంలో మూడు గ్రామాల ప్రజలకు జాబ్ కార్డులను మంజూరు చేసి ఉపాది పనులను కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. . వలసలను నివారించాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు ఉపాధిహామి పథకాలన్ని అమలు చేస్తున్నాయని ప్రభుత్వాల లక్ష్యానికి అనుగుణంగా ప్రజలకు జాబ్ కార్డులను మంజూరు చేసి వెంటనే ఉపాధి పనులను కలి ్పంచి ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతామని ఎంపిడిఓ ప్రభాకర్ హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, చంద్రకళ, శంకర్, బాభాపకృద్దీన్, వెంకటన్న పాల్గొన్నారు.

## రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య



**తాడిపత్రిఅర్బన్, జనవరి 28 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీనివాసపురంకు చెందిన ఖమ్మం ప్రవీణ్ (24) అనే యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా వున్నాయి. ప్రవీణ్ మొబైల్ తాకట్టు పెట్టడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన ప్రవీణ్ మద్యం సేవించి రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

